చక్రస్నానంతో వేడుకగా ముగిసిన శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

- ఘనంగా పారువేట ఉత్సవం

విశాలాంధ్ర - తిరుమల :శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు సోమవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. తొమ్మిది రోజుల పాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ చక్రస్నాన ఘట్టంతో వేడుకగా ముగిశాయి.అంతకుముందు తెల్లవారుజామున 4 నుండి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ శ్రీ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు.తొమ్మిదిరోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై లోకం క్షేమంగా ఉండడానికీ, భక్తులు సుఖశాంతుల్తో ఉండడానికీ చక్రస్నానం నిర్వహించారు. ఉత్సవాలు ఒక యజ్ఞమే కనుక - యజ్ఞాంతంలో అవభృథస్నానం' చేస్తారు. యజ్ఞనిర్వహణంలో జరిగిన చిన్నచిన్న లోపాలవల్ల ఏర్పడే దుష్పరిణామాలు తొలగి, అన్నీ సంపూర్ణ ఫలాలు చేకూరడంకోసం చేసే దీక్షాంతస్నానం అవభృథం. ఈ ఉత్సవాలు చేసినవారికి, చేయించినవారికి, ఇందుకు సహకరించినవారికీ, దర్శించిన వారికీ - అందరికీ ఈ ఉత్సవయజ్ఞఫలం లభిస్తుంది.ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పార్వేట ఉత్సవం :

ఏటా ఆనవాయితీగా అధిక మాసం బ్రహ్మోత్సవాల మరుసటి దినం నిర్వహిస్తున్న ఫార్వేట ఉత్సవాన్ని మంగళవారం మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 7 గంటల వరకు ఘనంగా నిర్వహించారు. పార్వేట ఉత్సవం సాధారణంగా మకర సంక్రాంతి మరుసటిరోజైన కనుమ పండుగనాడు జరుగుతుంది. అధికమాసం కారణంగా నిర్వహించే శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల మరుసటిరోజు కూడా ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పార్వేట ఉత్సవంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి, జేఈవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాంప్రదాయాన్ని చాటిన పంచె కట్టు మహోత్సవం

ఉత్సాహంతో ఉరకలు వేసిన యువత

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : గ్రామీణ ప్రాంతపు సంప్రదాయ డ్రస్సు పంచె కట్టు. ప్రస్తుత సూపర్ కంప్యూటర్ ఫ్యాషన్ కాలంలో సరికొత్త సాంకేతిక విజ్ఞానంతో యువత ముందుకు దూసుకెళ్తున్న వైనం జగమెరిగిన సత్యం. స్పీడ్ యుగానికి తగ్గట్టు ఆహారపు అలవాట్లు, వస్త్రధారణలు, వ్యవహార శైలిలు వేగంగా విస్తరించి, యువతను పూర్తిగా ఆవహించింది. ఆ దిశగా పయనిస్తున్న యువత సాంప్రదాయాలను మరిచి, విలువలను విడిచి సరికొత్త డిజైన్ టెక్నాలజీకి అలవాటు పడింది. వారి వారి ఇళ్లలోని మగ పిల్లలకు ఈ ఉత్సవాన్ని నిర్వహించి, వారికి సాంప్రదాయ విలువలను తెలియజేయాలని భావించారు. దసరా రోజు తెల్ల చొక్కా, పట్టు పంచ, కండువను ఒకే రీతిలో సిద్ధం చేశారు. పాటూరు వెంకటకృష్ణ, భగత్ కృష్ణ, లీలా కృష్ణ, మోహిత్, ఎం హరి, నారగింటి గౌతమ్ కృష్ణ, నరేష్, మహేష్, పి. పవన్ కుమార్, మచ్చల హేమనాథ్, భరత్, తరుణ్, విష్ణు సాయి, వరుణ్, జయ కాంత్, ప్రేమ చందు, జ్ఞానేంద్ర, హేమంత్ లకు తెలుగు సాంప్రదాయ పంచ కట్టును ధరింపజేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. బంధు మిత్రులందరు వారిని ఆశీర్వదించి, అభినందించారు. అనంతరం తోబుట్టువులు, తల్లిదండ్రులు, పెద్దలు ఆటపాటలతో అలరింపజేశారు. అందర్నీ ఆకర్షింప చేసిన ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, కృష్ణమ్మ, రెడ్డమ్మ కాంతమ్మ శాంతమ్మ, చిన్నక్క శివమ్మ, సుజన నాగభూషణమ్మ నీలమ్మ, శోభ, అరుణ, కరుణ, వసంతమ్మ, జయంతి, బాలయ్య సునీత, ప్రనూష ఎం మధు, మహేశ్వరి, గిరి పాల్గొన్నారు.

జిల్లా బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శిగా నేడేం మునెయ్య

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చిత్తూరు ఉమ్మడి జిల్లా బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శిగా నేడేం మునెయ్యను నియమించినట్లు జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు బాలకృష్ణ బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు నియామకం పత్రాన్ని అందచేశారు మంగళవారం మీడియా కేంద్రంలో బిజెపి మండలాక్షుడు జనార్ధన్ నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ నాయుడు మండల ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి కిసాన్ మోర్చ కార్యదర్శి చండీశ్వర్ రెడ్డి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం యాదవ్ లు ఘనంగా దుశ్శాలవతో సన్మానించారు ఈసందర్భంగా నేడం మునెయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని నాయకులు,కార్యకర్తలు కలుపుకుని పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు

తిరుపతిలో కానరాని కవర్ల నిషేదం

ప్లాస్టిక్ కవర్లు తిని ప్రమాదంలో పశువులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నిత్యం లక్షల సంఖ్యలో యాత్రికుల తాకిడి....స్థానికుల రాకపోకలతో సందడిగా ఉండే తిరుపతి నగర రోడ్లపై అడ్డదిడ్డంగా పశువుల సంచారంతో భారీ ట్రాఫిక్ కష్టాలు ఓ వైపు ఉంటే అదే మూగజీవాలు, పశువులు ఆకలి తీర్చుకునే క్రమంలో ప్లాస్టిక్ ప్రమాదానికి గురవుతున్నాయి. తిరుపతి, తిరుమల క్షేత్రాల్లో ప్లాస్టిక్ నిషేదం ఉన్నప్పటికీ కవర్ల భూతం పశువుల ప్రాణాలకు సంకటంగ మారింది. అయితే అన్ని వర్గాల్లోనూ ప్లాస్టిక్ నిషేధం పై సరైన అవగాహన లేక అనేక ఇబ్బందులకు మార్గం అవుతోంది. ఇప్పటికీ

తిరుచానూరు, తిరుపతి శివారు ప్రాంతాల్లో ప్లాస్టిక్ కవర్ల విక్రయం యథేచ్ఛగా సాగుతోంది. ఆ ప్రభావంతో నగరంలో కూడా ప్లాస్టిక్ నిషేధం అమలు కావడం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా రెస్టారెంట్లు, హోటళ్లలో భోజనం పార్సిల్లు ప్లాస్టిక్ కవర్లో చేయడం వల్ల హాని ఏర్పడుతోంది. ముఖ్యంగా జన సంచారం ఉండే ప్రాంతాల్లో సైతం ప్లాస్టిక్ నిషేధం అమలు కావడం లేదనే చెప్పాలి. అందుకు కారణాలు కూడా అనేకం అని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకునే ప్లాస్టిక్ నిషేదం తిరుపతిలో కావడం లేదని పలువురు పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. ప్లాస్టిక్ కవర్లలో ఆహారం వ్యర్థాలు వేసి డంపర్ ప్రాంతాల్లో పడేయడం వల్ల వాటిని మూగజీవాలు తినేందుకు చేసే ప్రయత్నంలో ప్రాణాల పైకి వస్తోంది. మరి ఇప్పటికైనా సంబంధిత విభాగాలు ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని, తద్వారా పశువుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చిట్టడివిని తలపిస్తున్న జగనన్న కాలనీ

అత్తా సొమ్ము అల్లుడి దానం, అన్న చందంగా...చిరు పంచాయతీల అభివృద్ధి ఆమడ దూరం........
పాలనా ఒక్కరిది పెత్తనం ఒక్కరిది అన్నట్టు నత్త నడకన సాగుతున్న జగనన్న కాలనీ అభివృద్ధి .....
వీటికి నిదర్శనం బ్రాహ్మణతంగేల్ పంచాయతీ మురికి నీటి కాలువ తోడు.

విశాలాంధ్ర - నారాయణవనం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలని నత్త నడకే నయమనిపించేలా సాగుతున్న వైనం సత్యవేడు నియోజకవర్గం నారాయణవం మండలములో చోటు చేసుకుంది. పథకాలకి కొరత లేదు..గ్రామ అభివృద్ధి లేదు... పాలకులు ఒట్టు వేసి మమ్మల్ని గెలిపించండి మీకష్టాలు తీరుతాయి అని అడిగి మాటలతో మభ్య పెట్టి గెలిచుకొని చిరుపంచాయతీ అభివృద్ధి గాలికి వదిలేసారు అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేద ఇంటి కల నిజం చేసేందుకు జగన్నన్న కాలనీ పెట్టి పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి అభివృద్ధి చేసి వారి కలలను నిజం చేసేందుకు కృషి చేసారు. కానీ పాలకులు వాటిని పెత్తనం ఒక్కరిది పాలనా ఒక్కరిది అన్నట్టు ఉందని చిరు పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. ఉన్నవారిదే పై చేయి అన్నట్లు మూడు పంచాయతీలకు ఒక్క సచివాలయం రైతు కేంద్రం ప్రభుత్వం ఏ పథకం పెట్టినా అవన్నీ మేజర్ పంచాతీకే పరిమితం చేస్తున్న పాలకులు అధికారులు.ప్రభుత్వం ఏమో ఇంటి వద్దకే సంక్షేమ పతకం అంటుంది కానీ అలాంటివి ఏమి లేదు అంటున్న ప్రజలు.చిరు పంచాయతీల అభివర్ధిని ఒక్కే వైపు చేసి పన్నులు అక్కడేదే అభివృద్ధి అక్కడే అంటూ వాపోతున్న ప్రజలు చిరు పంచాయతిని అభివృద్ధి చెయకుండా మేజర్ పంచాయతిని అభివృద్ధి చేసేందుకు ఇంటి స్థలాలు పంచాయతిలో ఇచ్చి వాటినే అభివృద్ధి చేయిస్తున్నారు.చిరు పంచాయతీలు అభివృద్ధి లేక నత్త నడకల నయమనిపించేలా అభివృద్ధి విటీకి నిదర్శనం బ్రాహ్మణతంగేల్ పంచాయతీ మురికి నిటి కాలువనే నిదర్శనం.పంచాయతిలో మురికినిటీ కాలువ నీళ్లువెళ్లే దారిలేక దోమలకే పరిమితం చేసారని వాపోతున్నారు. ప్రభుత్వం ఒక మేజర్ పంచాయతీ అభివృద్ధికి అనుమతులు ఇచ్చాయ చిరు పంచాయతీలు గాలికి వదిలేసారా చిరు పంచాయతీలో స్థలం కేటాయించి ఇచ్చి ఉంటే ప్రజలు ఇల్లు కట్టుకొని ఉండరా సొంత ఊరు నష్టం పొరుగురు లాభం అన్నట్టు చిరు పంచాయతీ ప్రజలను కూడా మేజర్ పంచాయతీకి పరిమితం చేసేందుకు ప్రభుత్వం ఏమైనా కృషి చేసిందా లేక పాలకులకు ప్రజలు బాణస్వం చేసేందుకు కృషి చేసిందా అని ప్రజలు వాపోతున్నారు.

ఇంజనీర్ల రూటే సపరేటు.

నిర్మాణాలు ఉండవు బిల్లులైతే పూర్తయి ఉంటాయి ఇంజనీర్ల రూటే సపరేటు జగనన్న ఇంటి నిర్మాణాలకు ఇసుక బిల్లులో దోపిడీ పనులు చేసేవారికి బిల్లులు పెట్టాలి కానీ ఇంజనీర్లు ఇంటి పనులు మొదలు పెట్టక ముందే ఇసుక బిల్లులని జగనన్న హౌసింగ్ కాలనీ నిర్మాణంలో భారీగా అవినీతి హౌసింగ్ శాఖలో పనిచేస్తున్న కొంతమంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులకు అందించే ఇసుక కూపన్లను తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సూళ్లూరుపేట కేంద్రంగా కొంత మంది వ్యక్తులు ఇసుక కూపన్లను లబ్ధిదారులకు తెలియకుండా కూపన్లను కంప్యూటర్ నుంచి బయటకు తీసి అమ్ముకుంటున్నారు. హౌసింగ్ కట్టుకునేందుకు లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు ఇసుక కూపన్లను దశలవారీగా అందించడం జరుగుతుంది ఒక్కో బిల్లుకు 875 రూపాయలను లబ్ధిదారుల బిల్లు నుంచి కట్ చేసుకుంటుంది అయితే ఇంటి పనులు మొదలు పెట్టక ముందే ఇసుకలోను దోపిడీ ఇంటి నిర్మాణ బిల్లులోను దోపిడీ వీటిని పట్టించుకునే అధికారులు కరువయ్యారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చిరు పంచాయతీలు అభివృద్ధి లేక అభివృద్ధికి ఆమాడ దూరంలో సాగుతుంది విటీపై అధికారులు పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అంటూ ప్రజలు వాపోతున్నారు.

నూతన మండపంలో ఘనంగా పార్వేట ఉత్సవం

- పంచాయుధమూర్తిగా పార్వేటలో పాల్గొన్న శ్రీ మలయప్ప
- ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో విమర్శించడం మంచిది కాదు : టీటీడీ ఛైర్మన్ భూమన
- పాత మండపాన్ని యధావిధిగా పునర్నిర్మించాం : టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర- తిరుమల : తిరుమల లో శ్రీ మలయప్పస్వామివారి పార్వేట ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. పార్వేట ఉత్సవం సాధారణంగా మకర సంక్రాంతి మరుసటిరోజైన కనుమ పండుగనాడు జరుగుతుంది. అధికమాసం కారణంగా నిర్వహించే శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల మరుసటిరోజు కూడా ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ అత్యంత ప్రాచీనమైన, కూలడానికి సిద్ధంగా ఉన్న పార్వేట మండపాన్ని టీటీడీ అధికారులు అదేరీతిలో పునర్నిర్మించారని, భక్తులు కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అయితే, ప్రతి ఒక్క విషయాన్ని రాజకీయ కోణంలో చూసి విమర్శించడం సరైన చర్య కాదని, అది పాజిటివ్ దృక్కోణమా, నెగెటివ్ దృక్కోణమా అన్నది ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. సద్విమర్శలు మాత్రమే చేయాలని, భగవంతునికి సంబంధించిన విషయాలలో అవి సలహాలుగా మాత్రమే ఉండాలన్నారు. టీటీడీలోని అర్చకులు, ఆగమపండితులు, ఉన్నతాధికారులు చక్కగా పనిచేస్తారని చెప్పారు. దురుద్దేశంతో మనకు వచ్చిన ఆలోచన మాత్రమే చాలా శాస్త్రీయమైనదని, మనం ఒక్కరమే గొప్పగా విమర్శలు చేయగలమని ఎవరైనా భావిస్తే అది చాలా తప్పిదం అవుతుందని చెప్పారు. ఇలా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. టీటీడీలోని అధికారులు ఎంతో భక్తితో పనిచేస్తారని, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తపన పడుతుంటారని అన్నారు. వందల సంవత్సరాల కాలం నాటి నిర్మాణాలను ఉపయోగించకుండా ఉన్నప్పుడు కాపాడుకోవడం తేలికని, వాటిని ప్రతిసారీ ఉపయోగించాల్సి వచ్చినప్పుడు ప్రయోగాలు చేయకూడదని వివరించారు. పార్వేట మండపం చాలా పాతదని, కూలిపోయే స్థితిలో ఉండగా, చక్కగా పునర్నిర్మించారని, భక్తులందరూ అభినందిస్తున్నారని చెప్పారు. టీటీడీకి సంబంధించి విమర్శలు చేస్తే ఒక సలహా రూపంగా ఉండాలికానీ, ఎదుటివారిపై దాడి చేసేలా ఉండకూడదని, వ్యక్తిగత ప్రతిష్ట కోసం ఏం మాట్లాడినా చెల్లుతుందని భావిస్తే భగవంతుని పట్ల అపచారం చేసినవారవుతారని అన్నారు. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నూతన మండపంలో పార్వేట ఉత్సవం చేయడం చాలా ఆనందదాయకమన్నారు. పాత మండపం శిథిలావస్థకు చేరుకుందని, మరమ్మతులు చేయడానికి కూడా అవకాశం లేని పరిస్థితుల్లో దీన్ని జీర్ణోద్ధరణ చేసినట్టు తెలిపారు. పాత మండపంలోని కళాఖండాలను రికార్డు చేసి యథావిధిగా తిరిగి నిర్మించామని, నూతన మండపం అద్భుతంగా వచ్చిందని చెప్పారు.కాగా, శ్రీవారి ఆలయంలో ప్రాతఃకాలారాధన పూర్తి అయిన తరువాత శ్రీమలయప్పస్వామివారు తిరుచ్చిపై తిరుమలలోని పాపవినాశన మార్గంలో గల పార్వేట మండపానికి ఊరేగింపుగా చేరుకున్నారు. శ్రీవారికి ఆస్థానం, నివేదన, హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు వేదములే నీ నివాసమట విమల నారసింహా...., కొండలలో నెలకొన్న...., నారాయణతే నమో నమో... తదితర సంకీర్తనలను రసరమ్యంగా ఆలపించారు. తరువాత ఉభయదార్లకు తాళ్ళపాకవారికి, మఠంవారికి మర్యాదలు చేశారు. వేదపారాయణదారులు సందర్భానుసారంగా వేదమంత్రాలను పఠించారు. అనంతరం పంచాయుధమూర్తిగా దర్శనమిచ్చిన శ్రీ మలయప్పస్వామి శంఖం, చక్రంతోపాటు ఖడ్గం, గద, ఈటె, విల్లు, బాణం తదితర ఆయుధాలు ధరించి పారువేటకు వెళ్లారు. శ్రీ మలయప్పస్వామివారి తరఫున టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డితో పాటు అర్చకులు శ్రీ రామకృష్ణ దీక్షితులు ఈటెను మూడుసార్లు విసిరారు. భక్తులు ఆనందంతో ఈ ఘట్టాన్ని తిలకించారు. దుష్టులను శిక్షించి భక్తులను రక్షించడమే ఈపారువేట అంతరార్థం. ఆ తరువాత శ్రీమలయప్పస్వామివారు పార్వేట మండపం నుంచి మహాద్వారానికి వచ్చి హతీరాంజీవారి బెత్తాన్ని తీసుకొని సన్నిధికి వేంచేయడంతో పారువేట ఉత్సవం ముగుస్తుంది. ఈ ఉత్సవం కారణంగా ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేశారు.ఈ కార్యక్రమంలో సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ-2 జగదీశ్వర్‌రెడ్డి, ఈఈలు జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీహరి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, డీఈ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, వీజీఓలు బాలిరెడ్డి, గిరిధరరావు, డెప్యూటీ సీఎఫ్ శ్రీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రేపు తిరుపతిలో నారా భువనేశ్వరి జనసభ

- విజయవంతం చేద్దామని టీడీపీ నేతల పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: సీఎం జగన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనపై మాజీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రజలకు నిజాలు చెప్పేందుకు పూరించిన సమర శంఖారావం సభ గురువారం(రేపు) తిరుపతిలో జరగనుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేతలు వెల్లడించారు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర నేతలు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, అంబూరి సింధుజ, శీను, ఆముదాల తులసీదాస్ తదితరులు తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. తమ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసిన విధానంపై (రాక్షసక్రీడను ప్రశ్నిస్తూ) "నిజం గెలవాలి" అనే కార్యక్రమంతో దివంగత ఎన్టీఆర్ కుమార్తె, నారా చంద్రబాబు సతీమణి అయిన నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు. తిరుపతి రేణిగుంట రోడ్డులోని అంకుర హాస్పిటల్ మైదానంలో భారీ బహిరంగ సభను జరుపతలపెట్టినట్లు పేర్కొన్నారు. చంద్రబాబు పై అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టి.... వైసీపీ నేతలు కొందరు రాక్షస ఆనందం పొందుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. న్యాయం ఎప్పటికైనా అంతిమ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. నారావారిపల్లి నుండి నారా భువనేశ్వరి బయలుదేరి ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. ఏ తప్పు చేయని చంద్రబాబును జైలుకు పంపారని, ఎన్నడూ గడప దాటని భువనేశ్వరిని రోడ్డుపైకి రప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా సందర్భంగా ఆదిపరాశక్తిగా నారా భువనేశ్వరి వైసిపి అరాచకాలపై ఆ సభలో స్పందిస్తారన్నారు. ప్రజలకు నిజాలు వెల్లడిస్తారని చెప్పారు. కావున తిరుపతి నగర ప్రజలంతా ప్రత్యేకంగా మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసి భువనేశ్వరికి సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు.

మయూరి శ్యామ్ దాతృత్వంతో చీరలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ గూడూరు ఆధ్వర్యంలో మయూరి శ్యామ్ దాతృత్వంతో చీరలు, బిరియాని పంపిణీ చేశారు. గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు, సందర్భంగా 50మంది మహిళలకు చీరలు, బిర్యానిను ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా నవరాత్రి ఉత్సావాలలో భాగంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకి చీరలు పంపిణీ చేశామన్నారు. అలాగే బిర్యానీ కూడా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యుడు వాకాటి రామ్మోహన రావు, కరిముల్లా, రాము, శివకుమార్ రెడ్డి(శివాని స్టడీ సర్కిల్), కుమార్ నాయుడు, పిల్లిల శీను, కృష్ణా రెడ్డి, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో భారతీయ జనతా పార్టీకి బిగ్ షాక్

బిజెపి మండల ఇన్చార్జ్ తపస్సి రాజీనామా

విశాలాంధ్ర - చంద్రగిరి: బిజెపిలో కొందరు నాయకులు తొండవాడ పంచాయతీ లోని తిమ్మప్ప ఆలయానికి చెందిన భూమిని ఆక్రమిస్తుండం జీర్ణించుకోలేక బిజెపి మండల ఇన్చార్జ్ పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తపసి మురళీ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పురాతన తిమ్మప్ప ఆలయ ప్రాంగణంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిజెపిలో కొందరు నాయకులు తిమ్మప్ప దేవాలయ భూములు ఆక్రమణకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తాను ఆక్రమణలు అడ్డుకుంటే సొంత పార్టీ నేతలే కేసులు పెట్టించారని ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. పార్టీ కోసం నీతి, నిజాయితీ, నిస్వార్థంగా పని చేసిన నేను అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని తన బాధను వ్యక్తం చేశారు. ఎవరెన్ని యిబ్బందులు పెట్టినా పురాతన తిమ్మప్ప ఆలయ పునఃనిర్మానమే నా ముందున్న లక్ష్యమని వ్యాఖ్యానించారు. బిజెపి హిందూ సాంప్రదాయానికి పెద్దపీట వేస్తుంటే చంద్రగిరి బిజెపిలో కొందరు నాయకులు తిమ్మప్ప దేవాలయ భూములు ఆక్రమణకు యత్నిస్తున్నారని మురళీ రెడ్డి మండిపడ్డారు. తాను పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తుంటే సహకరించకపోగా బిజెపిలోని కొందరు నాయకులు అడ్డుపడటం అవమానించి ఫేస్బుక్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ కూడా పెట్టారన్నారు. తాను బిజెపిలో చేరకముందు గత సంవత్సరం అనగా 10.10.22న పనులు ప్రారంభించడం జరిగిందని దీనికి ముందు ఆ స్థలాన్ని కొందరు స్థానిక బిజెపి నాయకులు ఆక్రమించదానికి పూనుకోగా అడ్డుకోవడంతో వారు నాపై కక్ష పెంచుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సాంప్రదాయాన్ని కాపాడాల్సిన బిజెపి నాయకులే హిందూ సాంప్రదాయానన్ని కాపాడే దిశగా ప్రయత్నాలు చేస్తున్న నాపై 12.04.23 న కేసు నమోదు చేయించడం బాధాకరమన్నారు. నాపై కేసు పెట్టినా పర్వాలేదని గతంలో మాదిరిగా దేవాలయం మళ్లీ శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి రాకుండా ఆలయ జీర్ణోద్ధరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయాలని కోరుకున్నట్లు ఆయన ఆవేదనా భరితంగా మాట్లాడారు.

ఘనంగా రెబల్ స్టార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : ఇండియా స్టార్, రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు గూడూరులో ఘనంగా నిర్వహించారు. గూడూరు రెండో పట్టణంలోని విఎస్ఆర్ స్కూల్ లో ప్రభాస్ యువ సేన అధ్యక్షులు యోగి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. యోగి, ప్రభాస్ అభిమానులు ఘన స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ప్రభాస్ జన్మదినం సందర్భంగా భారీ ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రభాస్ ఫ్యాన్స్, అభిమానులు 150 యూనిట్లు రక్త దానం చేసి రికార్డ్ సృష్టించారు. అదేవిధంగా 500మంది నిరుపేదలకు దుప్పట్లు, బట్టలు ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 50 కేజీ కేక్ ను ఎమ్మెల్సీ, యోగి లు కట్ చేసి ప్రభాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు సంబరాలు చేశారు. అలాగే 500 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రభాస్ యువ సేన అధ్యక్షులు యోగి ఎన్నో సంవత్సరాలనుండి ప్రభాస్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రత్యేకత ఏమిటి అంటే లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టి స్ఫూర్తి గా నిలుస్తున్నారు అని చెప్పారు.యోగి మాట్లాడుతూ ప్రభాస్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆయన నటించే మరిన్ని సినిమాలు విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ కార్యక్రమంలో వైసీపీ టౌన్ ట్రెజరర్ సూరి శెట్టి హరిక్రిష్ణ, తిరుపతి జిల్లా డివిఎంసి మెంబర్ వాకాటి ప్రభాకర్, గూడూరు రూరల్ ఎస్ఐ ఎం. మనోజ్ కుమార్ నాయకులు పడియాల శ్రీహరి, వీఎస్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ బాలరాజు, రెట్టపల్లి సురేష్, ప్రభాస్ యువసేన నాయకులు, మనోజ్, రవి, ఆకాష్, సతీష్, నరేంద్ర, ప్రభాస్ అభిమానులు, వైస్సార్సీపీ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ముగిసిన బ్రహ్మోత్సవ ధార్మిక, సంగీత కార్యక్రమాలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల, తిరుపతిలోని పలు వేదికలపై టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక, సంగీత కార్యక్రమాలు సోమవారం ముగిశాయి.అదేవిధంగా తిరుమల నాదనీరాజనం మండపంలో ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నమయ్య సంకీర్తనల ఆలాపన కార్యక్రమం సోమవారం ముగిసింది ప్రముఖ సంగీత విద్వాంసులు హైదరాబాద్ కు చెందిన రామాచారి తన శిష్యులైన సత్యయామిని, సాహితీ, శ్రియామాధురితో కలిసి అన్నమయ్య సంకీర్తనలను చక్కగా ఆలపించారు.తిరుపతి మహతి కళాక్షేత్రంలో మొదట శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల వీణ విభాగ హెడ్ వై.శ్రీవాణి వీణావాద్య కచేరి సభను రంజింపజేసింది. కార్యక్రమం -అన్నమాచార్య కీర్తన శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ తో ప్రారంభమైంది. ఆపై వాతాపి గణపతిం భజే, చక్కని తల్లికి చాంగుభళా, భాగ్యాద లక్ష్మీబారమ్మ, అయిగిరినందిని నందిత మేధిని, గరుడగమన తవ చరణకమల, భో శంభో శివశంభో, గోవింద నామాలు, జగడపు జనముల జాజర, కురయ్ ఒంద్రుమ్ అన్న కీర్తనలను వీణపై పలికించారు. తదుపరి శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల నృత్యవిభాగ అధ్యాపకురాలు పి.ఉషారాణి వారి శిష్య బృందంతో సమర్పించిన కూచిపుడి నృత్యప్రదర్శన సభను భక్తిరస సాగరంలో ముంచెత్తింది. తాండవ నృత్యకరి అని గణేశస్తుతితో ఆరంభం కాగా, త్రిమాతలపై, శ్రీచక్ర రాజసుతే లకు గావించిన నృత్యప్రదర్శన సభను ఆకట్టుకుంది.రామచంద్రపుష్కరిణి వేదికలో అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన కె.ఉదయభాస్కర్, జి. లావణ్య గాత్రకచేరి సభాసదులను భక్తిరసవాహినిలో ముంచెత్తింది. వీరికి బాబూరావు తబలా, శ్రీ జాయ్ కీబోర్డు, ఎం.గంగులప్ప శ్రుతిపై సహకారమందించారు.టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి ఆచార్య సూరం శ్రీనివాసులు, సిఏఓ శేషశైలేంద్ర, అడిషనల్ ఎఫ్ఏసిఏఓ రవిప్రసాదు, ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల, అన్నమాచార్య ప్రాజెక్టు పిసిఓ డా.లత, తిరుపతిపురవాసులు పాల్గొన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో ఉదయం వేద సందేశం, అనిత బృందం విష్ణు సహస్ర నామపారాయణం, శివలీల బృందం భక్తి సంగీతం, ప్రభాకర శర్మ భక్తామృతం ధార్మికోపన్యాసం, సాయంత్రం సౌమ్యరేఖ బృందం అన్నమయ్య విన్నపాలు, రాత్రి రవిప్రసాదరాజు బృందం హరికథా పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.

ముగిసిన శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ సాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉపపీఠంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయ దుర్గ అమ్మవారు, గణపతి, ఆంజనేయ స్వామి, సాయిబాబా వెంకటేశ్వర స్వామి వారిని గ్రామోత్సవంలో పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేరళ బ్యాండ్, కోలాటం, తీన్మార్, తప్పెట్లు, కీలుగుర్రాలు, మంగళ వాయిద్యాలు, బాణాసంచా వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పురవీధుల్లో సాగిన గ్రామోత్సవంలో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

చిత్తూరు రైల్వే బ్రిడ్జి వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు విజ్ఞప్తి

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నగరం కట్టమంచి రైల్వే బ్రిడ్జి వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు విజ్ఞప్తి చేశారు. చిత్తూరు నుండి తిరుపతికి వెళ్లే మార్గం లో ఉన్నటువంటి చిత్తూరు రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద వెళుతున్న పాదచారులు రాత్రుల యందు కారు చీకటిగా ఉన్నందువలన నడిచి వెళ్ళడానికి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రత్యేకంగా మహిళలు భయపడుతున్నారు పక్కన ఉన్నటువంటి పొదలలో పాములు వచ్చే ప్రమాదం ఉన్నందున చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ జోక్యం చేసుకొని ప్రజల సౌకర్యార్థం కోసం రైల్వే అండర్ బ్రిడ్జి కి ఇరువైపులా లైట్లు అమర్చడానికి చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మంత్రి పెద్దిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

విశాలాంధ్ర-పుంగనూరు: టిడిపి ముఖ్య నేతలు మహాసేన రాజేష్ పలువురు మీడియా ద్వారా పలు సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై చేస్తున్నా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పట్టణంలోని వైసిపి దళిత నాయకులు మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ శ్రీకాకుళం నుండి కుప్ప వరకు టిడిపి నాయకులు చేపట్టిన సైకిల్ యాత్రలో భాగంగా మండలంలోని సుగాలిమిట్ట గ్రామ సమీపన జరిగిన సంఘటనలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ దారింటి వెళ్లే దానయ్య అక్కడ టిడిపి నాయకులును ఇబ్బంది పెడితే దానిని మా నాయకుడికి అంటగట్టి టిడిపి నాయకులు బిజెపి జనసేన ముఖ్య నేతలు అలాగే మహాసేన రాజేష్ ఇష్టానుసారంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా అవమానపరచడం చాలా బాధాకరమన్నారు ఇష్టం వచ్చినట్లు మా నాయకుడిపై వాగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నామన్నారు ముఖ్యంగా మహాసేన రాజేష్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన శాస్తి చేయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో దళితసంఘం నాయకులు రాజు పెంచుపల్లి కృష్ణప్ప కుమార్ నక్కబండ ఖాదర్ భాష పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-పలమనేరు: తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయస్థాయిలో నిర్వహించిన భాషా పోటీల ఫలితాలను మంగళవారం సంస్థ అధ్యక్షులుపి. తులసీనాథం నాయుడు విడుదల చేశారు. వ్యాసరచన పోటీల్లో హైదరాబాద్ కు చెందిన సాయి జై రెడ్డి,వెంకట విహాన్, సుశాంక్, విష్ణుల్, చిత్తూరుకు చెందినప్రతిభ,పలమనేరుకు చెందిన చందు, నాగ భాను శ్రీ,విశాల్, ఖా సియాఅంజుమ్,ఉమర్,ప్రజ్ఞమ్, రోహిత,తేజ శ్రీ,సిరి శ్రీ,గ్రీష్మ,సాయిశ్రీ, గణేష్,శరణ్యలు, ఎంపికయ్యారన్నారు. చిత్రలేఖన పోటీల్లో హైదరాబాదుకు చెందిన అర్పిత,చౌడేపల్లికి చెందిన వైష్ణవి,సోమలకు చెందినసాయి ధ్యాన్చంద్, చిత్తూరుకు చెందినగుణ సాహిత్య, రొంపి చెర్లకు చెందిన అహ్మద్ నయాజ్ బేగ్, సాకే ఊరుకు చెందిన లక్ష్మీప్రణీత, పలమనేరు కు చెందినలక్ష్మీ చేతన,ప్రకాష్ రాజ్, గీర్వాణి,తేజలు ఎంపికయ్యారన్నారు. పద్యాల పోటీల్లో సోమల కు చెందినజైవర్ధన్, సాయి ధ్యాన్చంద్, పలమనేరుకు చెందినకృతి వెంకట్, కృత్య వెంకట్, కీల పట్ల కు చెందినడింపుల్ దుర్గా, లక్ష్మిశ్రీ,పావని,మేఘశ్రీ, శ్రీజ,దుర్గాశ్రీ, రిషిత, మానుశ్రీ, మదశ్రీ, గౌతమ్‌లు ఎంపికైనట్లు తెలిపారు. వీరందరికీ ఈనెల 29వ తేదీ జరిగే సంస్థ వార్షికోత్సవంలో బహుమతులు అందిస్తామన్నారు.

జగనసుర వధ దసరా సంబరాలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని పోలీసులు ముందస్తు నాయకులను గృహనిర్బంధాలు చేసినా కూడా పలు పంచాయితీలలో జగనాసుర వద కార్యక్రమాన్ని నాయకులు మరియు కార్యకర్తలు విజయవంతం చేశారు, తమ అధినాయకుడు నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు చేసిన కారణంగా ఈ జగనాసుర వద కార్యక్రమాన్ని చేయవలసిన కర్మ ఆంధ్ర ప్రజలకు ఎంతైనా ఉందని తుమ్మల వారి పల్లి మాజీ సర్పంచ్ రవి నాయుడు మరియు యువ నాయకుడు నవీన్ కుమార్ తెలిపారు ఏటేటా విజయదశమి అంటే నరకాసునివదతో ఆంధ్ర ప్రజలు పండగ చేసుకునేవారు ఈ సంవత్సరం జగనాసుర వద చేయవలసిన కర్మ పట్టిందని పేర్కొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణి

విశాలాంధ్ర- సదుం : సదుం మండలం పరిధిలోని మొరవపల్లి, పంచాయతీ పరిధిలో గల గదేవారిపల్లి, కాలని గ్రామాలకు చెందిన ఎస్టీ మరియు బీసీ విద్యార్థిని విద్యార్థులకు వస్త్ర వితరణ సంస్థ సభ్యులు రామమూర్తి, గోపాలు, దనంజయులు, ప్రశాంతి మరియు చిన్నబ్బ వారిచే చేయడం జరిగిందని మాతృ సేవా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు ఏం. విశ్వనాధ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ సదుం, పాకాల మరియు ఐరాల మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నిరుపేద మరియు పేద విద్యార్థులైన ఎస్టీ, బీసీ మరియు వర్గాలకు చెందిన బాల బాలికలను నిరంతరం పాఠశాలలో ఉండే విధంగా ప్రోత్సహించడానికి ప్రతి విద్యా సంవత్సరము సంస్థ ద్వారా విద్యా సామాగ్రి పంపిణీ, వస్త్ర వితరణ, బాల్య వివాహాలు ముందస్తు నిర్మూలన, బడి బయట పిల్లలను మరియు బాల కార్మికులు తిరిగి బడిలో చేర్పించడం, నిరాదరణకు గురి అయిన (తల్లిదండ్రులు లేని) బాలలకు నగదు ప్రోత్సహకము అందిస్తూ, బాలల హక్కుల పరిరక్షింపజేస్తూ వీరిని సమాజంలో ఉన్నత భావాల కలిగిన వ్యక్తులుగా తయారు చేయడానికి మరియు బాలలు మరింత ఆత్మ విశ్వాసంతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి గ్రామ సభ్యుల, టీచర్లు, ప్రజా ప్రతినిధుల, సామాజిక కార్యకర్తల సమన్వయంతో మాతృ సేవా సంస్థ అహర్నిశలు పనిచేయడం చాలా గర్వించదగ్గ విషయమని తెలియజేశారు. దాతలు పచ్చార్ల జయచంద్ర నాయుని వారు 80జీన్స్ ప్యాంట్లు సమకూర్చడం జరిగింది వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు గ్రామ సభ్యులుపాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి హత్య

విశాలాంధ్ర-పుంగనూరు: పోలీస్ స్టేషన్కు కూత వేత దూరంలో గుర్తుతెలియని ఒక యువకుడు హత్య కాబడినసంఘటన పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో చోటుచేసుకుంది స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల శనివారం రోజున ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగింది పట్టణంలో పోలీస్ స్టేషన్కు కూత వేత దూరంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో బెంచెలుకు 30సంవత్సరాల లోపు గల గుర్తు తెలియని యువకుడు ని కట్టేసి ఉండడాన్ని చూసి స్థానిక ప్రయాణికులు పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కట్టుబడి ఉన్న యువకులను చూసి మృతి చెందినట్లు గుర్తించి ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు.మృతి చెందిన యువకుడు మృతికి ముందు అదేరోజు పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నట్లు యువకుడి ఫోటోలు సోషల్ మీడియాలో హల్చల్ కావడం జరిగింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతున్నది పట్టణంలో ఎక్కడ చూసినా పోలీస్ స్టేషన్ మృతి చెందిన వ్యక్తి ఉన్న ఫోటో చూసి ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన యువకుడి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆయుధ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : విజయదశమి సందర్భంగా మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డితమ స్వగ్రామమైన పెద్దపంజాణి మండలం కెలవాతి గ్రామంలో వస్తు,ఆయుధపూజను తమ కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా వాహనాలతో పాటు వ్యవసాయ పరికరాలు ఆయుధాలకు వారు పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా త్వరగా విడుదల కావాలని పూజలు

విశాలాంధ్ర-గుడుపల్లి: మండల పరిధిలోని యామాగానిపల్లి లో నెలకొన్న శ్రీ ధర్మరాజులస్వామి ఆలయంలో ఎంపిపి మునిరాజు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా,త్వరగా జైలు నుండి విడుదల కావాలని స్వామివారికి అభిషేకంచేసినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక జెండాను తొలగించిన వారిపై చర్యలు తీసుకోండి

ఎస్పై కి ఫిర్యాదు చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలం అమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద గత ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ఏ ఐ టి యు సి కార్మిక జెండాను తొలగించిన వారిని గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు కార్వేటినగరం మండల ఎస్పై కి రాతపూర్వకముగా ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ నాగరాజు మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్. పాఠశాల లో పనిచేస్తున్న స్వీపర్లు. అంగన్వాడి వర్కర్లు, ఆటో డ్రైవర్లు వారి సంక్షేమం కోసం వారి హక్కుల కోసం కేంద్ర సంఘమైన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ అనుబంధంతో సభ్యులుగా ఉంటూ ఏఐటీయూసీ జెండాను పైపును ఏర్పాటు చేసుకొని సిమెంట్ దిమ్మెతో నాటారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం మే 1వ తారీఖున మే డే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న ఏఐటియుసి జెండాను శుక్రవారం రాత్రి జెండాతోపాటు పైపును దిమ్మితోపాటు తీసుకొని వెళ్లడం బాధాకరమని దీనిపై ఎస్ఐ విచారించి సంఘటనకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై చర్య తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా సమితి సభ్యులు పి రఘు, పి గజేంద్రబాబు, శ్రీ రంగరాజపురం మండల ఏఐటియుసి కార్యదర్శి గోవిందస్వామి, కార్వేటి నగరం మండలం ఏఐటీయూసీ కార్యదర్శి జయ కుమారి, యూనియన్ నాయకులు మోహన్ నిర్మల, మురగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి దేశాన్ని ఆకలి భారతదేశంగా మార్చింది

కాంగ్రెస్ సీనియర్ నేత తులసి రెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఆకలి భారతదేశం గా మార్చిందని కాంగ్రెస్ నేత తులసి రెడ్డి ఆరోపించారు. ఆదివారం చిత్తూరులో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో దేశంలోనే వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. దేశాన్ని అప్పులు పాలు చేసి అమ్మకానికి పెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వాని కె దక్కిందన్నారు. దేశాన్ని అభివృద్ధి చేయకుండా ఆకలి భారత దేశంగా చేశారని ధ్వజమెత్తారు. బిజెపి విధానాలతో భారతదేశం పలు రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం , జనసేన, బిజెపి, వైసిపిలను ఓడించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో ఈ నాలుగు పార్టీలు మోడీ భజన చేయడం తప్ప చేసింది ఏమీ లేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింద న్నారు. వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిక విషయమై తమతో ఏనాడు షర్మిల చర్చించలేదని ఏఐసీసీ కూడా తమతో ఈ విషయాన్ని ప్రస్తావించలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు బాధాకరమన్నారు. ఇంతకుముందు ఆయన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు భాస్కర్, చిత్తూరు నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, కాంగ్రెస్ పార్టీ నేతలు నరసింహులు, చిట్టిబాబు, బాబు, తదితరు నేతలు ,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అపోహాలు వద్దు

-డాక్టర్ రవిరాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న సీజనల్ వ్యాధుల పట్ల అపోహాలు వీడాలని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాజులకండ్రిగ దళితవాడను సందర్శించి సీనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ సీనల్ వ్యాధులు వాతావరణం మార్పు వల్ల వస్తుంటాయని. అలాంటి జ్వరాలపై అపోహాలు చెందాల్సిన అవసరం లేదన్నారు. జ్వరం వచ్చినప్పుడు కీళ్లు వాపు, కాళ్లు చేతులు వాపు రావడం జరుగుతుందని, బయడపడి ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి జేబులు చిల్లులు చేసుకోకండన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులోనే కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం లోపించ కుండా చూసుకోవాలన్నారు. అలాగే వర్ష నీరు నిల్వలు లేకుండా, పాత వస్తువుల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ థామస్

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు బుక్కా పట్నం గ్రామాల్లో మీ ఇంటికి మీతామస్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి కృష్ణం నాయుడు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్వామిదాస్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం తదితరులు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి డాక్టర్ తామస్ కు బాసటగా నిలవాలని పదేళ్ల ప్రస్తుత ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి నియోజకవర్గం అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని విద్యార్థికుడు వివాదరహితుడు డాక్టర్ థామస్ కు అండగా నిలవాలని మరో పర్యాయం చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్ర అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కేతినేని లోకేష్ నాయుడు చిట్టి రెడ్డి కోదండ రెడ్డి జయప్రకాష్ జ్యోతి యాదవ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

నాటు బాంబు పేలి యువకుడు మృతి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : నాటు బాంబు పేలి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పేరుమల పల్లి పంచాయతీ గడ్డం వారు పల్లిలో చోటు చేసుకున్నది పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన కన్నయ్య కుమారుడు చిరంజీవి 43 గత సంవత్సరం కుటుంబ సమస్యలపై ఘర్షణలు కాగా అతడి భార్య జయంతి ఘర్షణలు పడి అలిగి వెళ్లిపోయినది మనస్థాపం చెందిన చిరంజీవి ప్రతిరోజు అతిగా మద్యం సేవించి గ్రామాల్లో తిరుగుతున్నాడు దీంతో మద్యం మత్తులో నాటుబామును నోట్లో ఉంచుకుని గట్టిగా కొరకడంతో నాటుబాంబు పేలి చిరంజీవి అక్కడికక్కడే మృతి చెందారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు పూర్తి సమాచారం తెలియ రావాల్సింది ఈ నాటు బాంబులు అడవి మృగాలు వేటాడేందుకు ఉపయోగపడుతుందని ఆ కోణంలో కేస్నును దర్యాప్తు చేపట్టను న్నట్టు పోలీసులు తెలిపారు.

లక్ష్మీ నారాయణ స్వామికి బ్రహ్మరధాన్ని విరాళంగా అందించిన వెంకటేశన్

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు మండలం,వేపంజేరి లో వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి దేవస్థానానికి హైదరాబాదు సీటి మల్కాజిగిరి నివాసి (వేపంజేరి స్వంత గ్రామానికి చెందిన)అయిన వి. జె. వెంకటేశ్ కుటుంబీకులు బ్రహ్మ రథాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, కల్యాణోత్సవం , ఊంజల్ సేవ అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవమూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వార్లను పురవీధులలో ఊరేగించారు.ఇందులో భాగంగా లక్ష్మీనారాయణ స్వామి వారికి బ్రహ్మోత్సవాలు కోసం రథోత్సవ వాహనాన్ని అందజేసిన దాత వి.జె.వెంకటేశ్ కుటుంబ సభ్యుల ను ఆలయ సాంప్రదాయ ప్రకారంగా ఘన స్వాగతం పలికి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజరు నల్లా వెంకటేశులురెడ్డి , ఆలయ ప్రధాన అర్చకులు విష్ణు స్వామి, గోవిందస్వామి, ద్వివేది, ఆలయ సిబ్బంది, భక్తులు పలువురు పాల్గొన్నారు.

కొర్లగుంటలో చిల్లీస్ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుమల బైపాస్ రోడ్ లో తిరుమల మ్యూజిక్ సెంటర్ పక్కన చిల్లీస్ రెస్టారెంట్ మూడవ బ్రాంచి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్లీస్ ఫౌండర్ మధు మోహన్ రావు దంపతులు, సింధూరి పార్క్ అధినేత వెంకయ్య , బ్లిస్ హోటల్ అధినేత బాలకృష్ణ రెడ్డి , తిరుపతి ఈస్ట్ డిఎస్పి సురేంద్ర రెడ్డి చేతులు మీదుగా చిల్లీస్ రెస్టారెంట్ హోటల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చిన్న వయసులో చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హోటల్స్ అధినేత వీరాంజనేయులు (చిల్లీస్ అంజి) ని తిరుపతి జిల్లా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా చిల్లీస్ అంజిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న నెల వ్యవధిలోని అంజి మంచి సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ యజమానులకు ప్రతినిధుల బృందానికి సిబ్బందికి అనేక సహాయ సహకారాలు ప్రోత్సాహం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కొర్లగుంటలో నాలుగవ బ్రాంచ్ చిల్లీస్ రెస్టారెంట్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే తిరుపతిలో మూడు బ్రాంచ్లు కడపలో ఒక బ్రాంచ్ని ప్రారంభించడం జరిగిందని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుపతి జిల్లా హోటల్ రెస్టారెంట్స్ సెక్రటరీ నితిన్ చక్రవర్తి ట్రెజరర్ శ్రీహరి అసోసియేషన్ నేతలు సభ్యులు ఈ కార్యక్రమంలో తిరుపతిలోని ప్రముఖ హోటల్స్ అధినేతలు, నా మిత్రులు నా అభిమానులు కస్టమర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కూటర్‌ను ఢీకొన్న లారీ

మృత్యువుతో పోరాడుతున్న ఇద్దరు వ్యక్తులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రం పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో మంగళ వారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో మహిళకు, పురుషుడికి తీవ్రమైన రక్త గాయాలయ్యాయి, ఆస్పత్రులలో మృత్యువు తో పోరాడుతున్నారు. గ్రామస్తులు కథనం మేరకు వివరాలు నీర్పాకుకోట పల్లం హరిజన వాడకు చెందిన గుంధం సంపత్ భార్య గంధం చెంగమ్మ కూలీ పనులుకు వెళ్లడానికి దారిలో వెళుతుండగా అదే గ్రామానికి చెందిన పశువుల ఆసుపత్రిలో గోపాల మిత్రగా పనిచేస్తున్న దొడ్డగ బాలయ్య 35 ద్విచక్ర వాహనంపై బి ఎన్ కండ్రికి పాలు తీసుకుని వెళ్లుతుండగ ఆ ద్విచక్రవాహనంపై చంగమ్మ కూర్చుని వెళుతుండగా లారీ వరి ధాన్యంతో శ్రీ కాళహస్తి వైపు వెళుతున్న సమయంలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో చంగమ్మ కు నడుమ బాగం వరకు నుజ్జు నుజ్జు గా విరిగి పోయాయి, బాలయ్యకు కూడా రెండు కాళ్లు అతి తీవ్రమైన గాయాలు కావడంతో శ్రీకాళహస్తి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రైతులు తిరుపతి కార్పొరేట్ వైద్యం కోసం వెళ్ళమని సలహా ఇవ్వడంతో ప్రైవేట్ హాస్పటల్ తరలించారు. జరిగిన ప్రమాదంపై ఎస్సై వెంకట్ నరసింహ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై బాధితులు ఎవరు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయకపోవడం పూర్తి సమాచారం అందుబాటు లేదు.

మల్లాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పలమనేరు: మంగళవారం గంగవరం మండలం లోని మేలుమాయి రోడ్డు దగ్గర వెలసిన శ్రీ మల్లాలమ్మ దేవాలయంలో విజయదశమి నాడు మహిషాసురమర్దిని అలంకారం అభిషేకం పూజ కార్యక్రమాలు జరిపి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు భక్తులులకు అందించారు.అలాగే ఊరేగింపు చేయుటకు అమ్మ వారి అనుగ్రహం ఎల్లప్పుడూ మేదర సంఘం సభ్యులకు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. నూతన ఉత్సవ విగ్రహం నవరాత్రి సందర్భంగా ఊరేగింపు చేసినట్లు చిత్తూరు జిల్లా మేదర సంఘం అధ్యక్షులు వూటుకోట వెంకటరమణ తెలిపారు.

చంద్రబాబు అరెస్టు అన్యాయం

విశాలాంధ్ర - కార్వేటినగరం : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అన్యాయమని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్ ఆధ్వర్యంలో కార్వేటినగరం 91వ బూతు నందు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో అవనీతి అక్రమాలు పెరిగిపోయిందని 20 24 లో టిడిపి అధికారంలోకి రావడం తధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో టిడిపి నాయకులని అన్యాయంగా అరెస్టులు చేయడం దారుణం అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు వాసుదేవ రెడ్డి,, నటరాజు, గురువర్మ, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సందాని, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు నౌషాద్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, కేకే కుమార్, గిరి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో తెలుగు తమ్ముల ఆధ్వర్యంలో జగ నాసుర దహనం అనే కార్యక్రమంలోసైకో పోవాలి అనే కరపత్రాలను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో చెంగల్రాయ్ యాదవ్, మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, రామచంద్ర రాజు, మురలీకృష్ణ, అన్నమలై, రుక్కు బాబు పాల్గొన్నారు.

ధరణి డిపాజిట్ పథకం నెలాఖరు వరకు పొడిగింపు

విశాలాంధ్ర-పలమనేరు చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పలమనేరు మదనపల్లె రోడ్డు నందు ఉన్న సహకార కేంద్ర బ్యాంక్ శాఖలో ధరణి డిపాజిట్ పథకం ఈనెల ఆఖరి వరకు ఉంటుందని మేనేజర్ ఆశాభి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కు 8 శాతం ఆకర్షక నియమైన వడ్డీతో 450 రోజులకు అందివ్వనున్నట్లు ఆమె తెలిపారు. కానీసం డిపాజిట్ 1000 రూపాయలు చేయాలని, ఈ పథకంలో డిఐసి జిసి ఇన్సూరెన్స్ కూడా ఉచితంగా అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలన్నారు.

మహిషాసురమర్ధిని అలంకరణలో శ్రీబంగారమ్మ

విశాలాంధ్ర - కార్వేటి నగరం: శర్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ బంగారమ్మ మహిషాసురమర్ధినీ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. అర్చకులు అమ్మవారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి పాలు, పెరుగు, తేనే, పసుపు, చందనం, నారికేళీ జలలాలతో అభిషేకించారు. అనంతరం ఉభయదా రులైన దనశేఖర్ మొదలియార్ కుటుంబ సభ్యులు అమ్మవారికి సమర్పించి పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యాక్షుడు రంగనాధమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్పిళ్లై, భక్తులు పాల్గొన్నారు. బాట గంగమ్మ ఆలయం ప్రత్యేక పూజలు శర్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పచ్చికాపల్లం రోడ్డులో వెలసి ఉన్న బాటగంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా మంగళవారం ధసరా ముగింపు వేడుకల్లో భాగంగా ఆలయంలో అన్నదానం చేపట్టడం. జరిగింది. అలాగే ఆలత్తూరు సమీపంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ ఆలయంలో కూడా మంగళవారం సోమవారం మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ట్రాక్టరు, ద్విచక్రవాహనం ఢీ

ప్రమాదంలో భర్త మృతి - భార్య పరిస్థితి విషమం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని అప్పిరెడ్డి కండిగకు సమీపంలో రోడ్డు పక్కన నిలబెట్టిన ట్రాక్టర్ ను ఎదురుగా వస్తున్న వాహనాలు వెలుతురులో తెలియక ద్విచక్ర వాహనం పై వెళుతున్న దంపతులు రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు బంధువులు వివరాల మేరకు మండలంలోని కడపగుంట దళిత వాడకు చెందిన శేఖర్ , అతని భార్య ఉష కలిసి నెల్లేపల్లె లో కూలి పనులు ముగించుకుని సోమవారం రాత్రి ఇంటి కి ద్విచక్ర వాహనం పై బయలుదేరారు. మార్గం మధ్యలో అప్పిరెడ్డి కండిగ కు దగ్గరలో ఎదురుగా వచ్చే వాహనాలు వెలుతురు లో తెలియక ఆగి ఉన్న ట్రాక్టర్ ని ద్విచక్ర వాహనం పై దంపతులు ఢీకొన్నారు. ఈ సంఘటన లో గాయపడిన శేఖర్ (55) , ఉష (49) చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారిలో చికిత్స పొందుతూ శేఖర్ మృతి చెందగా, అతని భార్య ఉష పరిస్థితి విషమంగా ఉండటంతో తమిళనాడు వేలూరు లోని సర్వి ఆసుపత్రి కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ రామాంజనేయులు పేర్కొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

అంబేద్కర్ భవన ఆధునీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కిలివేటి

విశాలాంధ్ర- నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఆధునీకరణ పనులను స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి అంబేద్కర్ భవనాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక,వైసిపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,మాజీ ఎస్డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి,వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ దారా రవి,వైసిపి నాయకులు పాదర్తి హరినాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విజయదశమి సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని ఇస్లాపురం దుర్గమ్మ టెంపుల్ నందు మూడు రోజులు పాటు సేవలు ఆదివారం సోమవారం మంగళవారం మూడు రోజులు పాటు పుత్తూరు నందుగల ఇస్లాపురం కొండపై వెలసిన దుర్గమ్మ టెంపుల్ నందు అత్యధికంగా భక్తుల రద్దీ నీ దృష్టిలో ఉంచుకొని స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలు అందించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమంలో నందు త్రాగునీటిని అందించే విభాగం నందు, భక్తులను క్యూలైన్లలో ఎటువంటి ఇబ్బంది కలక్కుండా భక్తులకు సేవలు అందించారు. ఈ సేవలను ఆలయ అధికారులు మరియు శివానంద స్వామి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి ఫల ప్రసాదాలను అందించారు. ప్రత్యేక రవాణా సౌకర్యాలు కూడా కల్పించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం స్కౌట్ మాస్టర్ ఏ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది రేంజర్ లీడర్ భువనేశ్వరి మల్లేశ్వరి సాయి ప్రసన్న, గైడ్స్ లీడర్ యువ శ్రీ, మధుమిత హేమాద్రి, జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ ఎం.రమేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం నందు విజయదశమి పురస్కరించుకొని కార్యాలయం నందు మున్సిపల్ వాహనాలకు ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. కమిషనర్ ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుర ప్రజలకు, మున్సిపల్ సిబ్బందికి అమ్మవారి ఆశీస్సులు కలిగి ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, ఎం.బాలకృష్ణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, పారిశుద్ధ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొక్కలమ్మ ఆలయానికి వెండి ఆభరణాలు విరాళం

విరాళం అందించిన సర్పంచ్ దంపతులు



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామ పంచాయతీ లోని పొక్కలమ్మ ఆలయానికి రూ.6,18,000 విలువ గల వెండి ఆభరణాలు,అలాగే రూ.3,00,000లతో 250 కిలోల పంచలోహ సూలాన్ని కుంటి గంగమ్మ గుడికి తిరుచానూరు సర్పంచ్ కె. రామచంద్రా రెడ్డి దంపతులు మంగళవారం సమర్పించారు.వీరికి ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి.యోగనందరెడ్డి,వార్డు మెంబర్లు తిరుచానూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయమే దసరా:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : చెడుపై మంచి సాధించినందుకు ప్రతికగా దసరా పండుగ అని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ లు తెలిపారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి వారి దేవస్థానంలో స్వామి అమ్మవార్లను ఎమ్మెల్యే వరప్రసాద్ ఎమ్మెల్సీ మేరీగా మురళి దర్శించి పూజలు నిర్వహించారు అలాగే జడ్పీ హైస్కూల్ రోడ్ లో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ మేరీగా మురళి దర్శించారు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో ప్రజలందరూ విజయదశమిని వైభవంగా జరుపుకుంటున్నారని అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు ఎమ్మెల్సీ మురళి జ్ఞాపికలను అందించారు.

శ్రీమహిషాసురమర్దిని అలంకరణలో శ్రీ కామాక్షి అమ్మవారు



విశాలాంధ్ర- నారాయణవనం :-మండల కేంద్రంలోని అరణ్యం కండ్రిగ పంచాయతిలో వెలిసిన పుణ్యక్షేత్ర మైన శ్రీ కైలాసనాథ కోన శ్రీ కామాక్షంబిగా ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతోంది.అక్టోబర్ 15 నుంచి ప్రారంభమైన కరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 23 వరకు కొనసాగుతోంది.ఇందులో భాగంగా ఒక్కో రోజు ఒక్కో అలంకరణతో సర్వమంగళ దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం కామాక్షమ్మ అమ్మవారు శ్రీమహిషాసురమర్దిని అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు ఆలయంలో అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించి ఆభరణాలను తొడగడంతో శ్రీ మహిషాసుర మర్దని అలంకరణలో దర్శనమిచ్చారు.అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి సాయంత్రం జరిగిన నవరాత్రి ఉత్సవాలకు ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

శ్రీ శక్తి పీఠంలో పూర్ణాహుతితో ముగిసిన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో మంగళవారం పూర్ణాహుతితో దసరా ఉత్సవాలకు ముగింపు పలికారు ఈ సందర్భంగా శ్వేత వారాహి దేవికి శ్రీ మరకతశక్తి కాళీమాత కు సుగంధ భరిత ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు అమ్మవార్లను అలంకరించారు అనంతరం పీఠం ప్రాంగణంలో వెలిసి ఉన్న యాగశాలలో మాతాజీ రమ్యానంద భారతి, కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వర నంద స్వామి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తిచేసారు ఈ కార్యక్రమంలో ఎంఎల్సి సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి మేయర్ శిరీషలు మాతాజీ రమ్యానంద భారతి కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వర నంద స్వామి ఆశీస్సులు పొందారు ఆయనతో కనగలూరు గంగాధర్ రెడ్డి, రాజశేఖర్ అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి తెలుగు మహిళల సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలకు నిజం చెప్పి గెలవాలి అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతికి విచ్చేసిన నారా భువనేశ్వరికి టీడీపీ తెలుగు మహిళా నాయకురాళ్ళు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా తనపల్లి మార్గంలోని బైపాస్ వద్దనున్న తాజ్ హోటల్లో భువనేశ్వరిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్ తదితరులు కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానం చేశారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుంది....ధర్మమే కొనసాగుతుంది అంటూ భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనురాధ, పుష్పావతి యాదవ్, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి:ఏఐటీయూసి

విశాలాంధ్ర - తిరుపతి : పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉదయం 10 గంటలకు టాక్సీ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం బైరాగి పట్టేడ లోని గంధమనేని శివయ్య భవన్ జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలవలన కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని టాక్సీ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కొరకు ఎన్నోసార్లు ప్రభుత్వానికి తెలియపరిచిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. అదేవిధంగా రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరల వలన డ్రైవర్ల అందరూ అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియచేశారు. కేవలం ఓట్ల కోసం మాత్రమే ఈ డ్రైవర్లు, డ్రైవర్ల కుటుంబాలు ఉన్నట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా డ్రైవర్ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని అదేవిధంగా పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎం డి రవి, టాక్సీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ వి రమేష్, ఏపీ బాల, నగర అధ్యక్ష కార్యదర్శులు ఎల్ కె నాయుడు రైల్వే బాల తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగులకు కరువుభత్యం చెల్లించడంలో ప్రభుత్వ విఫలం

పెండింగ్‌లో 18 నెలల డిఏ బకాయిలు డిఏ బకాయిల సంగతి తేల్చాలి
ఏపిసిపిఎస్ఇఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేటి వెంకట సుబ్బారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెరిగిన ధరలకు అనుగుణంగా చెల్లించాల్సిన కరువు భత్యానికి సంబంధించిన బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏపిసిపిఎస్ఇఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేటి వెంకట సుబ్బారెడ్డి ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం వెంకటగిరి నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 133 ద్వారా 2022 జూలై నుండి 2023 అక్టోబర్ వరకు 16 నెలలు బకాయిలను విడతల వారిగా చెల్లిస్తామని, నవంబర్ నెల నుండి జీతంతో కలిపి చెల్లిస్తాం అంటూ ఉత్తర్వులు జారీ చేశారని, అయితే గతంలో కూడా 2022 జనవరి డిఏ కు సంబంధించి 18 నెలల బకాయిలు ఇంతవరకు ఒక్క పైసా కూడా ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించిన పాపాన పోలేదని తెలిపారు. అలాగే ఇంకా రెండు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నదని, ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగస్వాములేనన్న విషయం గుర్తెరిగి వారికి న్యాయబద్ధంగా రావలసిన బకాయిలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనారోగ్యం, అత్యవసరమైన కార్యక్రమాల కోసం అని ప్రభుత్వం వద్ద దాచుకున్న సొంత డబ్బులు చెల్లించడంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మంచిది కాదని, నేటి వరకు పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఏపీ జిఎల్ఐ, సరెండర్ లీవు, మెడికల్ బిల్లు తదితర ఆర్థిక బకాయిలన్నింటిని వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట దుర్మార్గపూరితమైన జిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఏపిసిపిఎస్ఇఏ ఆధ్వర్యంలో కోరారు. ఏకపక్షంగా జిపిఎస్ కు గవర్నర్ ఆమోదంతో గెజిట్ విడుదల చేయడం అన్నది ప్రభుత్వ నిరంకుశ విధానానికి పరాకాష్ట అని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం ఇదే మొండి వైఖరితో ముందుకు వెళ్లకుండా భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధ్యాయులపై ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని విజయవాడ దుర్గమ్మ తల్లిని దసరా పండగ సందర్భంగా కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్యాయం చేసిన ఏ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి రాలేదన్న సంగతిని ఈ ప్రభుత్వం మరువకూడదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో, ఎమ్మెల్సీలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఉధృతమైన పోరాట కార్యక్రమాల ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు. ఏపీ సిపిఎస్ ఈఏ తిరుపతి జిల్లా అదనపు కార్యదర్శి, వెంకటగిరి తాలూకా యూనిట్ ఎండి సలీం మాట్లాడుతూ ఇంతక మునుపు మూడు విడతలగా పెట్టిన 30 నెలలు డిఏ, అరియర్స్, సిపిఎస్ ఉద్యోగస్తులకు ఇప్పటివరకు రాలేదని, మరో డీఏ అరియర్స్ సబ్మిట్ కాలేదని, మరి ఇప్పుడు ఇచ్చిన డి ఏ మరల వాయిదాల ప్రకారము అనే చెప్పారు. ప్రస్తుతం మన సాలరీలో కలిపినప్పటి నుంచి మనకు ఇచ్చే విధంగా ఉన్నారు రావలసిన డిఏ అరియర్స్ ఎప్పుడు వస్తాయో ఆ దేవుడికే, ప్రభుత్వ పెద్దలకే తెలియాలి అని వాపోయారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

గూడూరులో జగనాసుర దహనం కార్యక్రమం

విశాలాంధ్ర - గూడూరు : నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా దేశం చేస్తుంది రావణ దహనం - మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు టీడీపీ కార్యాలయంలో నాయకులతో పాశం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ను ఏర్పాటు చేసి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తే, ఈ ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయించి మా నాయకుని రిమాండ్ కి పంపిందన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం రాత్రి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమాలను అడ్డుకునేందుకు డివిజన్ పోలీస్ అధికారి ముందుగానే వచ్చి మా పార్టీ కార్యాలయాన్ని ముట్టడి చేయించారన్నారు.పోలీసులు పార్టీ కార్యాలయాలను ముట్టడించి చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలనుఎందుకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారో తెలియడం లేదన్నారు. మేము ప్రజలకేమైనా ఇబ్బందులు కలిగించామా అని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో జరిగే తెల్ల రాయి రవాణాలో పోలీసులు వాటాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ చేసే వారి దగ్గర కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని, మా వ్యక్తి గత స్వేచ్ఛ కి భంగం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు ఇక్కడ ఏమైనా జరిగితే ఇక్కడి పోలిస్ అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. అలాగే మన నెల్లూరు మాజీ మంత్రి క్వార్ట్జ్‌లో అంతా తెలుగుదేశం పార్టీ వాళ్ళే అని ప్రెస్ మీడియా నిర్వహించారు. మాజీ మంత్రి క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై విలేకరుల సమావేశం నిర్వహించి టీడీపీ నాయకులు నిర్వహిస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ ఉంటుందన్నారు. కానీ ఈ రాష్ట్రంలో మాత్రం రాజా రెడ్డి రాజ్యాంగం నడుస్తోందన్నారు. ఇది ఎక్కువ కాలం ఉండదన్నారు. మీరు రాసుకున్న రాజ్యాంగానికి తొందరలో తూట్లు పడి ఇంటికి వెళ్ళే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, మాజీ కౌన్సిలర్ వాటంబేటి శివ కుమార్, గాయం రమణయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి, యదనపర్తి జనార్ధన్ రెడ్డి, తక్కిల్లపాటి చంద్ర మౌళి, ఏసుపాక పెంచలయ్య, అమరయ్య నాయుడు, యువత అధ్యక్షుడు వేముల సునీల్, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, కార్యదర్శి గుండాల భారతి, గూడూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లటూరులో ఘనంగా ఆంజనేయ స్వామి
జండా మహోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పురపాలక సంఘ పరిధిలోని నెల్లటూరు గ్రామంలో దేవి శరన్నవరాత్రుల దసరా వేడుకల సందర్భంగా మంగళవారం ఘనంగా ఆంజనేయ స్వామి జండా మహోత్సవ వేడుకలు నిర్వహించారు. దుష్ట గ్రహ సంహారకుడు వాయునందనుడైన ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని ఆయన చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఉంచి గ్రామంలో ఊరేగించారు. గత పది రోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సోమవారం రాత్రి నుండి స్వామివారిని మంగళవారం వరకు గ్రామంలో ఊరేగించారు. స్వామి చిత్రపటానికి రంగు రంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. మేళతాళాలు, తప్పెట్లు, డీజే సౌండ్లు, కీలుగుర్రాలు, విచిత్ర వేషధారణలతో, బాణ సంచా వేడుకలతో ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. యువత ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా ఈ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. యువత తప్పెట్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ తమ సంతోషాన్ని పాలుపంచుకున్నారు.

ఆటో డ్రైవర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆయుధపూజ

విశాలాంధ్ర - వరదయ్యపాళెం : తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలంలోని బత్తలవల్లం ఏకం ఆలయం సమీపంలో మంగళవారం ఆటో డ్రైవర్స్ సంఘం ప్రెసిడెంట్ గోపి, సెక్రటరీ శ్రీహరి ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా ఏకం ఆలయ ప్రతినిధి లోకేష్ దాసాజీ, వైకాపా నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వల రెడ్డి పాల్గొన్నారు.ఆటోలను సుంధరంగా తయారుచేసి, కాయ ఖర్పూర హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆటో సోదరులకు స్వీట్స్ పంచి పెట్టిన ఓడూరు ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ మొదటగా విజయదశమి పర్వదిన శుభాకాంక్షలను తెలిపారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించి, పోలీసుల వారి అమూల్యమైన సూచనలను, సలహాలను అనుసరిస్తూ ప్రమాదరహిత మండలంగా వరదయ్యపాళెం ను రూపుదిద్దేందుకు ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమైనది అన్నారు.తమ భాధ్యతలను గుర్తుంచుకుని, ప్రయాణికుల పట్ల గౌరవమర్యాదలతో నడుచుకుంటూ మరెంతో ఉన్నతంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే ఏకం ఆలయ ప్రతినిధి లోకేష్ దాసాజీ మాట్లాడుతూ ఆటో సోదరుల అభ్యున్నతికి అన్ని విధాలుగా తమవంతు సహాయ సహకారాలను అందించడంలో ముందుంటామని పేర్కొన్నారు.ఈ విజయ దశమి అందరి జీవితాల్లో నూతన విజయాలతో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన అర్చకులు సుధాకర్ స్వామి,జగదీష్ స్వామి, చిలమత్తూరు సర్పంచ్ కిషోర్, ఆటో డ్రైవర్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

గాజులు అలంకరణలో సర్వమంగళదేవి అమ్మవారు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణం శ్రీ కళ్యాణ వీరభద్రస్వామి ఆలయంలో సర్వ మంగళ దేవి అమ్మవారు గాజులు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అక్టోబర్ 15 నుంచి ప్రారంభమైన నవరాత్రుల ఉత్సవాలు అక్టోబర్ 26 వరకు కొనసాగునుంది.ఇందులో భాగంగా ఒక్కో రోజు ఒక్కో అలంకరణతో సర్వమంగళ దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం సర్వమంగళ దేవి అమ్మవారు గాజులు అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ క్రమంలో ఆలయ అర్చకులు యోగేశ్వరయ్య, బాలాజీ,మల్లికార్జున,సుబ్రహ్మణ్యం తదితరుల అర్చక బృందం ఆలయంలోనే శ్రీ సర్వమంగళ దేవి అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించి ఆభరణాలను,గాజులను అలంకరించడం జరిగింది. దీంతో సర్వ మంగళ దేవి అమ్మవారు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వడంతో మంత్ర ముద్దులయ్యారు.అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్త ఇందూరి రవికుమార్దేవర్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతోంది. నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని ప్రతిరోజు అమ్మవారికి అభిషేకాలు, హెూమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన నవరాత్రి ఉత్సవాలకు ఉభయదారులుగా సత్యవేడు పట్టణానికి చెందిన సజ్జ సోమయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు.భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

వైభవంగా కాళీ కాలబైరవ కళ్యాణం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని రాయలచెరువు కట్టక్రింద వెలిసి ఉన్న భవాని జలకంఠేశ్వర ఆలయ ప్రాంగణంలో మంగళవారం కాళీ కాళబైరవ కళ్యాణం ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామిజీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాళీ కాళబైరవ ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు నూతన వస్త్రాలతోప్రత్యేక అలంకరణ చేశారు. ప్రధాన అర్చకులు వేద మంత్రోత్సరణల నడుమ స్వామివార్ల కళ్యాణం వైభవంగా జరిగింది పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు కళ్యాణానికి హాజరైన భక్తులకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం సూరావారి పల్లిలో 108 మంది యువకులచే జ్యోతుల మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి బిజెపి జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు గుండాల గోపీనాథ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి,మోమిడి లీలా కృష్ణ , హిమాచల్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు పోలీసుల ముందస్తు నోటీసులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ "జగనాసుర దహనం" కార్యక్రమాకి అనుమతులు లేవని ఈ కార్యక్రమాన్ని తెదేపా నాయకులు ఇళ్లలోనే చేసుకోవాలని సోమవారం చంద్రగిరి నాయకులుకు పోలీసుల నోటీసులు ముందస్తు నోటీసులు ఇచ్చారు. బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం నుండి నారా భువనేశ్వరి నిజం గెలవాలి బస్సు యాత్ర చంద్రగిరి నియోజకవర్గం నుండి ప్రారంబించే సందర్భంగా అగరాల వద్ద బహిరంగ సభా వేదిక సిద్ధం చేస్తున్న మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా,సక్కూరి ధనంజయ రెడ్డి, మరికొంత మంది నాయకులు కు ఎస్.ఐ.హిమబిందు తమ సిబ్బందితో వెళ్ళి నోటీసు అందజేశారు. రాత్రి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని, దొరబాబులు నాయకులు కార్యకర్తలు తో కలిసి జగనాసుర దహనం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి, చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు. అమర్నాథ్ రెడ్డి, దొరబాబు, నాని సభా ప్రాంగనాన్ని పరిశీలించారు.

శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సేవలో చైర్మన్ అంజూరు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని కొత్తపేట ఉప్పు వీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ముందుగా శ్రీ వాసవి ఆర్యవైశ్య సమాజం సభ్యులు స్వాగతం పలికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సభ్యులు ముచ్చేలి దామోదరరావు, కుందాం రామమోహన్, కొండాప్రభాకర్ గుప్తా, ముచ్చేలి నాగేశ్వరరావు, కొండా హరీష్, విజనపల్లి చంద్రశేఖర్, అమరా జనార్ధన రావు శ్రీ కొత్త సురేష్ బాబు, విజనపల్లి మునిమహేష్ బాబు, తేరాల పురుషోత్తం, సోమిశెట్టి వెంకటరత్నం శెట్టి, అయితా మురలీకృష్ణ శ్రీ మెంటా సుబ్బారావు, వల్లపూడి మధుసూధనరావు, అయితా శ్రీనివాసులు, వాకిచెర్ల జగదీష్ కుమార్, శ్యామసుందర మూర్తి, పట్టణ ప్రముఖులు కంట ఉదయ్ కుమార్, బాలా గౌడ్, సాయి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం
మరో ఇరువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మండలం బిరదవాడ గ్రామం సమీపంలో, కలకత్తా చెన్నై జాతీయ రహదారి దసరా పర్వదినం మంగళవారం రోజున నెత్తురోడింది. బిరుదువాడ గ్రామానికి చెందిన కార్తీక్(20), ఆనంద్ బాబు ద్విచక్ర వాహనంపై సమీప శ్రీనివాసపురం గ్రామంనందు ఉన్న వాసమ గుడివద్దకు దసరాఉత్సవాలలో పాల్గొనడానికి ఆపోజిట్ రోడ్డు నందు పోసాగారు. అదే సమయానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వలసకూలీలు ఇద్దరు మోటార్ సైకిల్ పై సూళ్లూరుపేట నుంచి నాయుడుపేట వైపు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఒక్కసారిగా ఈ రెండు బైకులు ఎదురుగా, తీవ్ర వేగంతో ఢీకొనడంతో రెండు బైకులు నుజ్జు నుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంలో కార్తీక్, తెలంగాణ వలసకూలీ ఒకరు అక్కడకక్కడే మృతి చెందారు. ఆనంద్ బాబు, తెలంగాణకు చెందిన మరో వలసకూలి తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు కొనసాగిస్తున్నారు. మృతి చెందిన ఇద్దరు యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వలస కూలీ లు వివరాలు తెలియాల్సి ఉంది. ఈసంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని స్థానిక పోలీసులు తెలియజేశారు.

ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి డిడి అందజేసిన దాత

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ కు చెందిన వికాస్ కుమార్ కిషోర్ బాయ్ ఆదివారం రాత్రి అశ్వవాహన సేవలో రూ.10 లక్షల విరాళం అందించారు . ఈ మేరకు డిడిని చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి దాత అందజేశారు.